

# అక్షరార్చన
# AKSHARARCHANA









N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

పాఠంపేరు: అక్షరం

తరగతి: 7 వ

ఉపాధ్యాయుని పేరు: ఎన్.పార్థ సారథి. పాఠశాల సహాయకులు(తెలుగు)

కాలాంశాల సంఖ్య: 12

***సాధించాల్సిన సామార్థ్యాలు:-***

**అ) అవగాహన – ప్రతిస్పందన**

I. వినడం-మాట్లాడడం: పాఠ్యాంశంలోని కవితను భావయుక్తంగా చదివి, భావాన్ని సొంతమాటల్లో చెప్పించడం.

II.చదవడం-అవగాహన చేసుకోవడం: పాఠంలోని వచన కవితను సమగ్రంగా అర్థం చేసుకొని, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు చెప్పగలగడం,రాయగలగడం. ఇచ్చిన దేశభక్తి గేయాన్ని చదివి,రాగయుక్తంగా పాడడం,నియోజనాలను పూర్తిచేయడం.

**ఆ) వ్యక్తీకరణ – సృజనాత్మకత**

III.స్వీయరచన: వచన కవితను అవగాహన చేసికొని, ప్రశ్నలకు ఉచితరీతిన సమాధానాలు సొంతంగా రాయగలగడం.

IV. సృజనాత్మకత: వచన కవిత ఆధారంగా నేర్చుకున్న అమ్మ, అక్షరం గొప్పతనాన్ని మరియూ అమ్మ ఆకాంక్షను తెలుసుకొని వచన కవితలు రాయడానికి ప్రయత్నిస్తారు.

**ఇ) భాషాంశాలు**

V. పదజాలం: అర్థాలు,సొంతవాక్యాలు,పర్యాయపదాలు,సొంతవాక్యాలను,ప్రకృతి-వికృతులను తెలుసుకొని రాయగల్గడం, పాఠ్యభాగంలో ఇచ్చిన నియోజనాలను పూర్తిచేయడం.

VI.వ్యాకరణాంశాలు: సంధి, విభక్తుల నియోజనాలను పూర్తిచేస్తారు. – ఆకార సంధి గురించి తెలుసుకోవడం.

VII. ప్రాజెక్టు వర్కు: ఇచ్చిన ప్రాజెక్టు వర్కు ద్వారా అమ్మకు, అక్షరానికి సంబంధించిన వచన కవితలను సేకరిస్తారు.

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

**అక్షరజ్ఞానం అందించిన ఆదిగురువు అమ్మ, ఆమెను గౌరవిస్తూ, అక్షరం యొక్క గొప్పతనాన్ని విద్యార్థులకు తెలియజేయడం ఈ పాఠ్యాంశ ఉద్దేశ్యం.**

అ) ప్రక్రియ : **వచన కవిత.** పద్య,గేయాల్లో ఉండే ఛందస్సుతో సంబంధం లేకుండా, వ్యవహారిక భాషలో రాసే కవితను వచన కవిత అంటున్నాం.

చిన్నచిన్న పదాలు,వాక్యాలతో ధ్వని గర్భితంగా ఉండే కవిత వచన కవిత.

ఆ) ఆధారం : రావినూతల ప్రేమకిషోర్ గారిచే రచించబడిన 'నలుగురవుదాం' అనే కవితా సంపుటిలోనిది..

ఇ) ప్రత్యేకత : విద్యార్థులలో తల్లి పట్ల గౌరవాన్ని, చదువు పట్ల ఆసక్తిని పెంపొందేల చేయడం,వచన కవితలను పరిచయం చేయడం ఇత్యాది.

ఈ) సాధించే సామర్థ్యాలు:
1. పాఠ్యాంశంలోని వచన కవితను భావంతో ,రాగంతో చదవగలగడం.
2. వచనకవితలోని భావాన్ని గ్రహింపజేసి విద్యార్థులలో తల్లిపై అనురాగాన్ని,చదువుపట్ల ఆసక్తిని పెంపొందించడం.
3. పాఠంలోని పదాలను సొంతవాక్యాలలో ఉపయోగింపజేయడం.
4. కొన్ని కవితలను సేకరించి నేర్చుకొనేలా వారిలో ఆసక్తిని కలిగించడం .

ఉ). పరిశీలనా గ్రంథాలు:శ్రీరావినూతల ప్రేమ కిషోర్ గారిచే రచించబడిన 'నలుగురవుదాం' అనే కవితా సంపుటి, తెలుగుబాట -7.తెలుగునిఘంటువు,పెద్ద బాలశిక్ష.

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

# మొదటి సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 1 వ పీరియడ్ | **విన‌డం – ఆలోచించి మాట్లాడడం**<br><br>శీర్షికా ప్రకటనం<br><br>పాఠ్యభాగ వివరాలు | **1. ఉపోద్ఘాతం-పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>i) ఉన్ముఖీకరణ – చిత్రం గురించి మాట్లాడడం.<br>తరగతి కృత్యంగా చర్చను నిర్వహిస్తాను.<br>పుట్టిన నాటినుండి తన బిడ్డ సర్వతోముఖాభివృద్ధిగా ఎదగాలని కోరుకుంటూ అక్షరాన్ని నేర్పిస్తూ మలివయస్సులో తనకు నీడగా ఉంటాడని, తనులేకున్నా తను నేర్పిన అక్షరం తోడుగా ఉంటుందని ఆశిస్తుంది. ఆ అక్షరంలోనే అమ్మ ఉందని తెలియజేస్తూ *శీర్షికా ప్రకటనం నల్లబల్లపై గావిస్తాను*<br>**2. బోధన,చర్చ - అవగాహన**<br>* ఉద్దేశ్యం పిల్లలచే చదివించి చర్చను నిర్వహిస్తాను.<br>*పద్య ప్రక్రియను పరిచయం చేస్తాను.<br>* పాఠ్యభాగ వివరాలను కూడా పిల్లలచే చదివించి చర్చను నిర్వహిస్తాను. | <br><br>అక్షరం<br><br>**వచన కవిత**<br>పద్య,గేయాల్లో ఉండే ఛందస్సుతో సంబంధం లేకుండా, వ్యవహారిక భాషలో రాసే కవితను వచన కవిత అంటున్నాం. చిన్నచిన్న పదాలు,వాక్యాలతో ధ్వని గర్భితంగా ఉండే కవిత వచన కవిత. | 1. చిత్రంలో ఎవరెవరున్నారు?<br>2. తల్లి ఏంచేస్తుంది?<br>3. పిల్లలు ఏంచేస్తున్నారు?<br><br>*మీ అమ్మ నీకు చదువులో ఎలాంటి సహాయం చేస్తుందో తెల్పండి.<br>* చదువు వలన ఉపయోగాలు చెప్పండి.<br> |

-prepared by N. పార్థ సారథి. S.A (TEL) 9866647047

## రెండవ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు – అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 2 వ పీరియడ్ | *** విద్యార్థులకు సూచనలు**<br><br>1&2 భాగాలు.<br>1 నా గుండే గవాక్షాల్లోనే కాదు ………………………… నిద్రాభంగం చేస్తుంటాయి.<br><br>2.కళలు రాలని రాత్రి …………………………<br>అచ్చరాల కంబళి కప్పిందేమో<br> | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* పాఠంలోని బొమ్మల ఆధారంగా విషయాన్ని ఊహించి చెప్పమంటాను<br>**పాఠ్యాంశ బోధన – చర్చ - వివరణ**<br>**2. పాఠ్యాంశబోధన,చర్చ -అవగాహన**<br>* పిల్లలచే బాహ్య పఠనం నిర్వహిస్తాను.<br>* ఆదర్శపఠనం –పాఠ్యభాగంలోని కవితను భావయుక్తంగా పఠనం గావిస్తాను.<br>*పిల్లలచే మౌన పఠనం చేయిస్తాను<br>*అర్థ సంగ్రహణం చేయిస్తూ కవిత్వ భాగాలను వివరిస్తాను.<br>*ఆలోచింపజేసే అనుసంధాన ప్రశ్నల ద్వారా పూర్తి తరగతి కృత్యాన్ని చర్చను నిర్వహిస్తాను. | **భావం**<br>నేను బాగా చదువుకుని ఈప్రపంచాన్ని మరింత మెరుగుపరచాలన్న అమ్మ ఆశ నా గుండెచప్పుడయింది. ఇప్పుడు నాకు కళ్ళు మూసినా, తెరిచినా అక్షరాలే కనిపిస్తుంటాయి. నేను బాగా చదివి గొప్ప ప్రయోజకుడిని కావాలనే అమ్మ కోరిక నన్ను నిద్రపోనివ్వడంలేదు. అమ్మ ఆశలు నన్ను ఒళ్ళంతా కళ్ళు చేసుకొని శ్రద్ధగా చదువుకొనేలా చేశాయి. అందుకే అక్షరాలు కలలో కూడా నన్ను వదిలిపెట్టడంలేదు.<br>మా అమ్మే నా పంతులమ్మ. నేను ఆమెకు బుజ్జోడిని. కాబట్టి పడుకునేటప్పుడు కూడా నాకు అక్షరాలనే దుప్పటి కప్పింది.<br><br>**అర్థాలు**<br>గవాక్షం = కిటికీ<br>కంబళి = దుప్పటి | 1. అమ్మ ఆశ గుండెచప్పుడు ఎందుకయ్యింది?<br>జ) నేను బాగా చదువుకుని ఈప్రపంచాన్ని మరింత మెరుగుపరచాలన్న అమ్మ ఆశ నా గుండెచప్పుడయింది.<br>2.కవిని నిద్రపోనివ్వని అంశమేది?<br>జ) బాగా చదివి గొప్ప ప్రయోజకుడిని కావాలనే అమ్మ కోరిక కవిని నిద్రపోనివ్వడంలేదు<br>**అర్థాలు**<br>1.అచ్చరం = అక్షరం<br>2.తావు = ప్రదేశం<br>కవాతు = కసరత్తు (సొంత వాక్యం వ్రాయండి)<br>*భవిష్యత్తు బాగుండాలంటే చదువుపై కవాతు చేయాలి..<br><br>**ఇంటి పని**<br>1. అమ్మ ఆశ కవికి గుండెచప్పుడు ఎందుకయ్యింది?<br>2. కవిని నిద్రపోనివ్వని అంశమేది? |

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు – అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 3 వ<br>పీరియడ్ | **3&4 భాగాలు.**<br>చిన్నప్పుడు అన్నప్రాసన నాడు .............<br>ఒళ్ళంతా ముద్దుల్తో నింపిందంట.<br><br>అమ్మ ముద్దులో..............<br>..............మరేమివ్వగలను.<br> | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సరిచేస్తాను<br>**పాఠ్యాంశ బోధన – చర్చ – వివరణ**<br>**2. పాఠ్యాంశబోధన,చర్చ – అవగాహన**<br>* పిల్లలచే బాహ్య పఠనం నిర్వహిస్తాను.<br>* ఆదర్శపఠనం –పాఠ్యభాగంలోని కవితను భావయుక్తంగా పఠనం గావిస్తాను.<br>*పిల్లలచే మౌన పఠనం చేయిస్తాను<br>*అర్థ సంగ్రహణం చేయిస్తూ కవిత్వ భాగాలను వివరిస్తాను.<br>*ఆలోచింపజేసే అనుసంధాన ప్రశ్నల ద్వారా పూర్తి తరగతి కృత్యాన్ని చర్చను నిర్వహిస్తాను | **భావం**<br>అన్నప్రాశన రోజున నాముందు పెట్టిన అన్నీ వస్తువులను వదిలేశాను. ఎర్రని కలాన్ని పట్టుకున్నాను. కలం పట్టిన నేను లోకానికి మేలుచేస్తానని అమ్మ ఆనందంతో మురిసిపోయింది. అమ్మ మాటల్లోనే కాదు ముద్దుల్లోను అక్షరాల గుర్తులు ఉన్నాయి.అందుకే నేను అమ్మను ప్రేమించినంతగా అక్షాన్ని ప్రేమిస్తాను. బాగా చదువుకొని అమ్మకోరిక తీరుస్తాను. అమ్మ ప్రేమను గుర్తుచేసికొంటూ అమ్మ ప్రేమను తెలిపే అక్షరంగా మారతాను. | 1అన్న ప్రాశన రోజున కవి ఏమి పట్టుకున్నాడు?<br>జ) ఎర్రని కలాన్ని.<br>2. అమ్మ ముద్దుల్లో ఏమి ఉన్నాయి?<br>జ) అక్షరాలు<br>**అర్థాలు**<br>1.ముద్దర్లు = గుర్తులు<br>2.సుద్దలు= గుర్తులు<br>అక్షరం =వర్ణం (సొంత వాక్యం వ్రాయండి)<br>* అక్షరం నాలుకకు చెరుకురసం వంటిది<br><br>**ఇంటి పని**<br>1.కవి లోకానికి మేలుచేస్తాడని ఎందుకు మురిసిపోయింది?<br>2. మీ అన్నప్రాశన విశేషాలను మీ పెద్దలను అడిగి తెలుసుకొని రాయండి?<br>అక్షరం/అమ్మ కు సంబంధించిన పాటలను /కవితలనుసేకరించి రాయండి .<br>( మొదటి మూల్యాంకనం)<br> |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

## 3వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసన్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 4 వ పీరియడ్ | కవి పరిచయం | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సరిచేస్తాను<br>* బొమ్మల ఆధారంగా కవి ఎవరో గుర్తించి చెప్పమంటాను<br>**కవి పరిచయం-చదివించుట - వివరణ**<br>* పిల్లలచే బాహ్య పఠనం నిర్వహిస్తాను.<br>* ఆదర్శపఠనం –పాఠ్యభాగంలోని కవి గురించి పఠనం గావిస్తాను.<br>*పిల్లలచే మౌన పఠనం చేయిస్తాను<br>*అర్థ సంగ్రహణం చేయిస్తూ కవి గురించి వివరిస్తాను.<br>*ఆలోచింపజేసే అనుసంధాన ప్రశ్నల ద్వారా పూర్తి తరగతి కృత్యాన్ని చర్చను నిర్వహిస్తాను. | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం,చార్టు<br><br>కవిపేరు: రావినూతల ప్రేమకిషోర్<br>కాలం: 01.08.1965 -07.10.2019<br>జన్మస్థలం: ప్రకాశం జిల్లా కొండిపి గ్రామం<br>రచనలు: శ్రమవర్ధీత, అజమాయషి,నిశి, రెక్కల పుడమి,ఇంకుచుక్క, నిశాబ్దగాయం, టామి,కల్లందిబ్బ మొ.వి | 1. రావినూతల ప్రేమకిషోర్ రచించిన రచనలు తెల్పండి?<br>జ.) శ్రమవర్ధీత, అజమాయషి,నిశి మొ.వి.<br>**ఇంటి పని**<br>ఈ పాఠ్యభాగ కవి గురించి మీకు తెలిసిన విషయాలు రాయండి. |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

# 4వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
| --- | --- | --- | --- | --- |
| 5వ పీరియడ్ | ఉక్తలేఖనం | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సరిచేస్తాను<br>**ఉక్తలేఖనం**<br>* పిల్లలచే ఉక్తలేఖనం నోటుపుస్తకాలలో రాయిస్తాను..<br>* ఉక్తలేఖనంలో ఉచ్చారణ స్పష్టంగా ఉండేవిధంగా జాగ్రత్తలు వహిస్తా .<br>*ఒకరినొకరు చూచి రాయకుండా జాగ్రత్తలు పాటిస్తాను<br>*వినికిడి,దృష్టి లోపం ఉన్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తాను.<br>*ప్రత్యేక అవసరాలున్న విద్యార్థులకై ప్రత్యేక వ్యూహాలను అమలుచేస్తాను.<br>* కార్యక్రమ అనంతరం ఇచ్చిన ఉక్తలేఖన పదాలను నల్లబల్లపై రాసి వారి నోటు పుస్తకాలను సరిదిద్దుతాను.<br>* తప్పుగా రాసిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి ఉంచి వారిచేత ఆ పదాలను సాధన చేయిస్తాను. | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం<br><br> | గవాక్షం –కవాతు – నిద్రాభంగం – కంబళి – అన్నప్రాసన-అక్షరాలు-దున్నుతాడు. ము.వి.<br>**ఇంటి పని**<br>తప్పులుగా రాసిన పదాలను సాధన చేసి మరలా రాయండి<br> |

# 5వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 6 వ పీరియడ్ | అవగాహన – ప్రతిస్పందన<br> | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సరిచేస్తాను<br>**సామార్థ్యాల సాధన – అవగాహన – ప్రతిస్పందన**<br>1.పాఠం అర్థం చేసుకోవడం, వచన కవిత అవగాహన, ప్రత్యేక పదాల అవగాహనను తెలుసుకొనేందుకు ప్రశ్నిస్తాను.<br>2.వచన కవిత లోని భావాన్ని తెలుసుకోవడంలో ,కవితా పఠనం లో విద్యార్థులు ఏ స్థాయిలో ఉన్నారో ప్రశ్నించి గ్రహిస్తాను.<br>3.పాఠంలోని కవిత్వాన్ని భావానికి తగినవిధంగా చదివిస్తానుస్తాను.<br>4.పాఠం ఆధారంగా ప్రశ్నలను అడిగి తగిన జవాబులను మాట్లాడిస్తూ రాయిస్తాను.<br>5.ప్రశ్నలపై తరగతి కృత్యంగా చర్చ జరిపిస్తాను.<br>6.దేశభక్తి గేయాన్ని చదివించి దానిపై ప్రశ్నించడం ద్వారా వారి అవగానాశక్తిని తెలుసుకొంటాను. | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం<br><br>జయము జయము భరతమాత జయము నీకు జగన్మాత<br>ఈ జగాన సాటి ఎవ్వరే ఓ యమ్మ నీకు<br><br>గంగ యమున గోదారీ సింధు కృష్ణ కావేరీ<br>బ్రహ్మపుత్ర తుంగభద్ర తపతీ నర్మద పెన్నా<br>పొంగి పొరలె తరంగాలు నీ మెడలో హారాలు<br>జీవనదుల కన్నతల్లివే ఓయమ్మ నీవు // జయము జయము//<br><br>హిమ వింధ్యా పర్వతాలు దేవతలకు నిలయాలు<br>దట్టమైన అరణ్యాలు మహామునుల స్థావరాలు<br>పసిడి పంట క్షేత్రాలు పంచలోహ ఖనిజాలు<br>నిజముగ నువు రత్న గర్భవే ఓయమ్మ నీవు<br>// జయము జయము//<br><br>లోకమంత చీకటిలో తల్లడిల్లుతున్నప్పుడు<br>నాగరికత లేక నరులు పామరులై ఉన్నప్పుడు<br>వేదాలను వెలికితెచ్చి జ్ఞానభిక్ష పెట్టినావు<br>నిజముగ నువు జగద్గురువువే ఓయమ్మ నీవు<br>//జయము జయము//<br><br>-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047 | 1.వచన కవితను భావయుక్తంగా చదవండి.<br>2. మీరు తల్లిదగ్గర ఏమి నేర్చుకున్నారు?<br>3.మీ చిన్నప్పటి అనుభవాలు తెల్పండి.<br><br>**దేశభక్తి గేయంపై ప్రశ్నలు**<br>1.మన జీవనదులు ఏవి?<br>.............................................<br>2.మహామునుల స్థావరాలు ఏవి?<br>....................................<br>3.ఎవరికి జయము పలకాలి?<br>..................................................<br>4.ఈ గేయం ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి<br>...............................................?<br><br>**ఇంటి పని**<br>దేశభక్తి గేయాన్ని నేర్చుకుని రాగయుక్తంగా పాడండి. |

# 6 వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 7 వ పీరియడ్ | వ్యక్తీకరణ- సృజనాత్మకత | **<u>1. ఉపోద్ఘాతం- పలకరింపు</u>**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సరిచేస్తాను<br>**<u>సామార్థ్యాల సాధన – స్వీయరచన - లఘు ప్రశ్నలు</u>**<br>1.ప్రశ్నల స్వరూప స్వభావాలపట్ల అవగాహన కల్పిస్తాను..<br>2.సమాధానాల ముఖ్యాంశాలను రాబట్టిస్తాను.<br>3.సమాధానాల్లోని అంశాలను క్రమంలో అమర్చుతాను .<br>4.పాఠం ఆధారంగా ప్రశ్నలను అడిగి తగిన జవాబులను మాట్లాడిస్తూ రాయిస్తాను.<br>5.ప్రశ్నలపై తరగతి కృత్యంగా చర్చ జరిపిస్తాను.<br>6.లఘు ప్రశ్నలలోని సమాధానాలలోని కీలకాంశాలను,పదాలను నల్లబల్లపై రాయిస్తాను.<br>7.వ్యక్తిగతంగా సొంతశైలిలో జవాబులు రాయడాన్ని ప్రోత్సహిస్తాను.<br>8.దోషాలను సరిచేస్తాను.<br>9.వ్యక్తిగత మరియూ జట్టు కృత్యంగా నిర్వహిస్తాను. | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం<br> | **<u>ఇంటి పని</u>**<br>1.అక్షరాలు ఎక్కడ కవాతు చేస్తాయని కవి అన్నాడు?<br>2.అన్నప్రాసన నాడు జరిగిన సంఘటన గురించి రాయండి .<br> |

-prepared by N.పార్ధ సారథి. S.A (TEL) 9866647047

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 8 వ పీరియడ్ | వ్యక్తీకరణ-<br>సృజనాత్మకత | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సరిచేస్తాను<br>**సామర్థ్యాల సాధన – స్వీయరచన - వ్యాస ప్రశ్నలు- సృజనాత్మకత**<br>1.ప్రశ్నల స్వరూప స్వభావాలపట్ల అవగాహన కల్పిస్తాను..<br>2.సమాధానాల ముఖ్యాంశాలను రాబట్టిస్తాను.<br>3.సమాధానాల్లోని అంశాలను క్రమంలో అమర్చుతాను .<br>4.పాఠం ఆధారంగా ప్రశ్నలను అడిగి తగిన జవాబులను మాట్లాడిస్తూ రాయిస్తాను.<br>5.ప్రశ్నలపై తరగతి కృత్యంగా చర్చ జరిపిస్తాను.<br>6.వ్యాస ప్రశ్నలలోని సమాధానాలలోని కీలకాంశాలను,పదాలను నల్లబల్లపై రాయిస్తాను.<br>7.సృజనాత్మకంగా,వ్యక్తిగతంగా సొంతశైలిలో జవాబులు రాయడాన్ని ప్రోత్సహిస్తాను.<br>8.దోషాలను సరిచేస్తాను.<br>9.వ్యక్తిగత మరియూ జట్టు కృత్యంగా నిర్వహిస్తాను. | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం<br><br>**సృజనాత్మకత అంశం:**<br>అమ్మ ప్రేమ గురించి చిన్న కవిత రాయండి<br><br><br> | **ఇంటి పని**<br>1. అక్షరం వచన కవిత సారాంశాన్ని రాయండి.<br>2. జీవితంలో చదువు విలువ ఎంత ముఖ్యమో తెల్పండి.<br><br> |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

# 7వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| ౭ వ పీరియడ్ | భాషాంశాలు | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సరిచేస్తాను<br>**సామర్థ్యాల సాధన – భాషాంశాలు**<br>1.పదాలకు అర్థాలు రాయించి వాటితో సొంత వాక్యాలు రాయిస్తాను.<br>2.సమానార్థక పదాలను గుర్తించి రాయిస్తాను.<br>3.సొంతవాక్యాలు పదపట్టిక పూర్తిచేస్తారు.<br>4.ప్రకృతి – వికృతి పదాలను గుర్తింపజేస్తాను.<br>5.భాషాంశాలపై తరగతి కృత్యంగా చర్చ జరిపిస్తాను.<br>6. పదాలను అర్థంచేసికున్న తీరును ప్రశ్నలడిగి వారియ అవగాహనను పరిశీలిస్తాను.<br>7.వ్యక్తిగతంగా సొంతశైలిలో జవాబులు రాయడాని కి ప్రోత్సహిస్తాను.<br>8.దోషాలను సరిచేస్తాను.<br>9.వ్యక్తిగత మరియూ జట్టు కృత్యంగా నిర్వహిస్తాను. | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం<br>**అర్థాలు**<br>గవాక్షం = కిటికి<br>తావు =స్థానం<br>**పర్యాయ పదాలు**<br>అమ్మను మించిన దైవం లేదు<br>మాతను పూజించాలి .<br>ఉ) అమ్మ- మాత<br>**ప్రకృతి – వికృతి**<br>నిద్ర - నిదుర | **ఇంటి పని**<br>*పదాలకు అర్థాలను జతపరచండి .<br>1. గవాక్షం ( ) (అ) నేల<br>2. తావు ( ) (ఆ ) హృదయం<br>3. గుండె ( ) (ఇ) కిటికి<br>4. ఇల ( ) (ఇ) స్థానం<br>*కింది వాక్యాలలో సమానార్థక పదాలు గుర్తించండి<br>1.శరీర శుభ్రతను పాఠించాలి, తనువును ఆరోగ్యంగా ఉంచుకోవాలి.<br>2..నేత్రాలను సురక్షితంగా ఉంచుకోవాలి. నయనాలు లేనిదే లోకాన్ని చూడలేము.<br>*కింది పదాలలో ప్రకృతి –వికృతులను గుర్తించండి.<br>నిదుర,అమ్మ,రాత్రి,ముద్దర,అంబ,అక్కరము,నిద్ర, రాతిరి,అక్షరము,ముద్ర.<br>ప్రకృతి / వికృతి<br>1 ................ ..................<br>2 ................ ..................<br>3 ................ ..................<br>4 ................ .................. |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| ౨ వ పీరియడ్ | భాషాంశాలు | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సరిచేస్తాను<br>**సామార్థ్యాల సాధన – భాషాంశాలు**<br>1.ఖాళీలను సరైన పదాలతో పూరింపజేయిస్తాను<br>1.పదాలకు అర్థాలు రాయించి వాటితో సొంత వాక్యాలు రాయిస్తాను.<br>2.సొంతవాక్యాలు రాయిస్తాను.<br>3. పదపట్టిక పూర్తిచేస్తారు.<br>5.భాషాంశాలపై తరగతి కృత్యంగా చర్చ జరిపిస్తాను.<br>6. పదాలను అర్థంచేసికున్న తీరును ప్రశ్నలడిగి వారియ అవగాహనను పరిశీలిస్తాను.<br>7.వ్యక్తిగతంగా సొంతశైలిలో జవాబులు రాయడానికి ప్రోత్సహిస్తాను.<br>8.దోషాలను సరిచేస్తాను.<br>9.వ్యక్తిగత మరియూ జట్టు కృత్యంగా నిర్వహిస్తాను. | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం<br>ఖాళీలను సరైన పదాలతో జతపరచుట<br>1. నేను తల్లిదండ్రులను గౌరవిస్తాను<br>గౌరవిస్తాను, గౌరవించను<br>**సొంతవాక్యాలు**<br>అక్షరాలు<br>ఉ) మన జీవితానికి అక్షరాలు మార్గదర్శకాలు<br>**పదపట్టిక** (see below) | **ఇంటి పని**<br>* కింది ఖాళీలను సరైన పదాలతో జతపరచండి .<br>1. నేను కష్టపడి............................<br>చదువుతాను, చదవను<br>2. చేతులు శుభ్రంగా............................<br>కడుగుతాను, కడగను<br>3. మంచివాళ్ళతో స్నేహం ............................<br>చేస్తాను, చేయను<br>*కింది పదాలకు సొంతవాక్యాలు రాయండి<br>1.నిరంతరం.........................<br>2.అనుబంధం.....................<br>*కింది వాక్యాలు ఆధారంగా మన బంధుత్వాలను గళ్ళలో నింపండి.<br>**అడ్డం:**<br>1. తల్లికి మరొక పేరు (2)<br>2. తల్లిగారి చెల్లిని ఏమని పిలుస్తారు(3)<br>3. తల్లిగారి అక్కని ఏమని పిలుస్తారు(3)<br>**నిలువు:**<br>1. తల్లిగారి తల్లిని ఏమని పిలుస్తారు(3)<br>2. తండ్రిగారి తల్లిని ఏమని పిలుస్తారు(3)<br>3. తండ్రిగారి అక్క/చెల్లిని ఏమని పిలుస్తారు(3)<br>(తిరగబడింది) |

**పదపట్టిక**

| | | | | |
|---|---|---|---|---|
| 1.అ | మ్మ | | 2.నా | |
| మ్మ | | 2.చి | న్న | మ్మ |
| మ్మ | | | మ్మ | త్త |
| | | | | 3.అ |
| | 3.పె | ద్ద | మ్మ | |

| పిరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 10 వ పీరియడ్ | వ్యాకరణాంశాలు | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సరిచేస్తాను<br>**సామార్థ్యాల సాధన –వ్యాకరణాంశాలు**<br>- పూర్వపదం –పరపదం<br>1.పదాలు విడదీసి పూర్వ పదం –పరపదాలను గుర్తింపజేస్తాను.<br>2. అక్షరాలు విడదీసి పూర్వ స్వరం –పరస్వరం గుర్తింపజేస్తాను<br>3. తరగతి చర్చ ద్వారా సంధి నియమాలు/సందర్భాల పట్ల అవగాహన కల్పిస్తాను.<br>4. * ద్వితీయావిభక్తిని పరిచయం చేస్తాను<br>5. వ్యాకరణాన్ని అర్థంచేసికున్న తీరును ఉదాహరణలను అడిగి వారి అవగాహనను పరిశీలిస్తాను.<br>7.కొన్ని ఉదాహరణల ద్వారా మూల్యాంకనం చేస్తాను.<br>8.దోషాలను సరిచేస్తాను.<br>9.వ్యక్తిగత మరియూ జట్టు కృత్యంగా నిర్వహిస్తాను. | **పూర్వపదం -పరపదం**<br>రామయ్య = రామ + అయ్య<br>(పూర్వపదం) (పరపదం)<br>**పదాలను విడదీయుట**<br>1.దేశమును ప్రేమించుమన్న మంచియన్నది పెంచుమన్నా<br>ప్రేమించుమన్న= ప్రేమించుము+అన్న<br>పెంచుమన్న=పెంచుము+అన్న<br>**పూర్వపద స్వరం -పరపదస్వరం**<br>దేశమంటే =దేశము+అంటే<br>(పూర్వపదం) (పరపదం)<br>(మ్+అ=మ) + (అ)<br>(పూర్వపద స్వరం) (పరపద స్వరం)<br>పదాలను విడదీసి పూర్వ పరస్వరాలను గుర్తించుట<br>సంధిపదం విడదీయడం పూర్వస్వరం పరస్వరం<br>మనకందరికి = మనకు +అందరికి ఉ + అ<br>ప్రపంచమందు=ప్రపంచము+అందు ఉ + అ | **ఇంటి పని**<br>*గీతగీసిన పదాలను విడదీయండి.<br>చదువు నేర్పిన గురువులకిదే మా వందనం<br>శ్రీశైల మల్లన్న కోరిన కోర్కెలు తీర్చే దైవం<br>సిహాద్రి అప్పన్న నమ్మిన భక్తులకు అండ<br>1. గురువులకిదే=.........+.............<br>2.మల్లన్న=................+.............<br>3.అప్పన్న=.................+.............<br>*గీతగీసిన పదాలను విడదీయండి.<br>దేశమంటే మనుషులోయ్ అని గురజాడ అన్నారు<br>గాంధీజి లేఖలు మనకందరికీ ఆదర్శం<br>అమూల్యమైన పుస్తకాలకు నిలయం గ్రంథాలయం<br>1.దేశమంటే =.............=...........,........<br>2.మనకందరకి=..........=..........,........<br>3.గ్రంథాలయం=..........=.........,........<br>-prepared by N.పార్థ సారథి. S.A (TEL)<br>9866647047 |

| పిరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 11 వ పీరియడ్ | వ్యాకరణాంశాలు | 1. ఉపోద్ఘాతం- పలకరింపు<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సరిచేస్తాను<br>సామార్థ్యాల సాధన –వ్యాకరణాంశాలు- సంధి- ద్వితీయావిభక్తి<br>1.పదాలు విడదీసి పూర్వ పదం –పరపదాలను గుర్తింపజేస్తాను.<br>2. అక్షరాలు విడదీసి పూర్వ స్వరం –పరస్వరం గుర్తింపజేస్తాను<br>3. తరగతి చర్చ ద్వారా సంధి నియమాలు/సందర్భాల పట్ల అవగాహన కల్పిస్తాను.<br>4. *విభక్తిని, ద్వితీయావిభక్తిని పరిచయం చేస్తాను<br>5. వ్యాకరణాన్ని అర్థంచేసికున్న తీరును ఉదాహరణలను అడిగి వారి అవగాహనను పరిశీలిస్తాను.<br>7.కొన్ని ఉదాహరణల ద్వారా మూల్యాంకనం చేస్తాను.<br>8.దోషాలను సరిచేస్తాను.<br>9.వ్యక్తిగత మరియూ జట్టు కృత్యంగా నిర్వహిస్తాను. | సంధి<br>కృష్ణుడతడు = కృష్ణుడు + అతడు<br>(పూర్వపదం) (పరపదం)<br>(డ్+ఉ=డు) + (అ)<br>(పూర్వపద స్వరం ) (పరపద స్వరం)<br>(పూర్వపద స్వరం,పరపద స్వరంలకు పరపదస్వరం ఆదేశముగా రావడం సంధి )<br>చిన్నదైన= చిన్నది+ఐన<br>ద్వితీయా విభక్తి<br>విభక్తి అనగా వాక్యములోని వేర్వేరు పదములకు అన్వయము కలిగించు ప్రత్యయములను, పదములను విభక్తులంటారు. ఇవి రెండు పదముల మధ్య సంబంధాన్ని కలిగిస్తాయి.<br>* కర్మను గురించి తెలియజేసే సందర్భంలో ద్వితీయా విభక్తిని వాడతారు<br>*నిన్,నున్,లన్,కూర్చి,గురించి -ద్వితీయా విభక్తి<br>లక్ష్మణుని భార్య ఊర్మిళ | ఇంటి పని<br>*గీతగీసిన పదాలను విడదీయండి.<br>సీత పుట్టినింటికి మెట్టినింటికి పేరు తెచ్చింది చిన్నదైన ఉడుత రామునికి సహాయం చేసింది.<br>* కింది పదాలను విడదీసి రాయండి.<br>అక్షరాలంటని=అక్షరాలు+అంటని<br>కప్పిందేమో=..........+..............<br>బాగుందని=...........+.............<br>*కింది పదాలను కలిపి రాయండి.<br>1. అక్షరాన్ని+అవడం =అక్షరాన్నవడం<br>2.ముద్దర్లు+ఉన్నట్లు=..................<br>3.దున్నుతాడు+అని=..................<br>*కింది పట్టికను వాక్య రూపంలో రాయండి.<br>లక్ష్మణుడు / కాపాడాలి<br>దేవుడు / గౌరవించాలి<br>చెట్లు (ని/ను) భార్య ఊర్మిళ<br>తల్లిదండ్రులు / నమ్మేవారు ఆస్తికులు<br>పర్యావరణం / నరకవద్దు<br>1.....................................<br>2.......................................<br>-prepared by N.పార్థ సారథి. S.A (TEL)<br>9866647047 |

# 9వ సోపానం

| పిరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 12 వ<br>పీరియడ్ | ప్రాజెక్ట్ వర్క్ | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సవరిస్తాను<br>**సామార్థ్యాల సాధన – ప్రాజెక్ట్ వర్క్**<br>1. ప్రాజెక్ట్ వర్క్ కోసం తరగతి జట్లను సిద్ధం చేస్తాను.<br>2. ప్రాజెక్ట్ వర్క్ లో గల లోపాలు లేకుండా తగు సూచనలు చేస్తాను.<br>3.ప్రాజెక్ట్ అంశాలు కు సంబంధించినా విశ్లేషణ చేస్తాను.<br>4. అక్షరం/అమ్మ కు సంబంధించిన పాట/కవితల సేకరణపై అవగాహన కల్గిస్తాను.సేకరించిన వాటిని ప్రదర్శిస్తాను<br>5.ప్రాజెక్ట్ వర్క్ కి సంబంధించిన అంశాలు ఎక్కడెక్కడ లభిస్తాయో సూచిస్తాను.<br>6. గ్రంథాలయ పుస్తకాలు, ఇంటర్నెట్ URL లు తెలియజేస్తాను.<br>7.కొన్ని ఉదాహరణల ద్వారా మూల్యాంకనం చేస్తాను.<br>8.దోషాలను సరిచేస్తాను.<br>9. జట్టు కృత్యంగా నిర్వహిస్తాను. | నల్లబల్ల<br>ప్రాజెక్ట్ వర్క్ నమూనా<br><br>అక్షరం<br>పదునెక్కిన<br>ఆయుధం<br>ఉద్యమకారుని<br>చేతిలో...<br><br>చీకటిని చీల్చే<br>వెలుగు రేఖ<br>గురువిచ్చే మాటలో..<br><br>అందమైన రాత<br>రచయిత గీత లో..<br><br>చరిత్ర పునాదులకి<br>ఊతమిచ్చే అక్షరం<br>చదువులమ్మ<br>వొడినుంచి<br>విస్తరిస్తూ... విహరిస్తూ<br>కాలపు గమనాన్ని<br>దశ .....దిశ ని నిర్దేశిస్తూ<br>ముందుకు సాగుతుంది<br>ఈ అక్షరం.....<br>కవిత రచన : సిహెచ్. కరుణా సాగర్<br>Manandari.com | **ఇంటి పని:**<br>అక్షరం/అమ్మ కు సంబంధించిన పాటలను /కవితలనుసేకరించి రాయండి .<br>( మొదటి మూల్యాంకనం)<br><br>prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047 |

## 8వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 12 వ పీరియడ్ | చమత్కార పద్యం & నేనివి చేయగలనా? | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సరిచేస్తాను<br>**సామార్థ్యాల సాధన – చమత్కార పద్యం**<br>1.చమత్కార పద్యాన్ని పిల్లలచేత చదివింపజేసి వివరిస్తాను.<br>2.అందులోని విశేషాలను తెలియజేస్తాను..<br>3.పద్యంలోని చమత్కారాన్ని పరిచయం చేస్తాను .<br>4.పూర్తి తరగతి కృత్యంగా నిర్వహిస్తాను.<br>5. కీలకాంశాలను,పదాలను నల్లబల్లపై రాయిస్తాను.<br>6. సొంతశైలిలో కొన్ని వాక్యాలు రాయడాన్ని ప్రోత్సహిస్తాను.దోషాలను సరిచేస్తాను. | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం, | 1. అమ్మ అంటే ఎన్ని అక్షరాలు?<br>2.మహిమకు అంతులేనిది ఏది?<br>3.అమ్మ మాట ఎలాంటిది?<br>4. అమ్మప్రేమ అంతులేనిదని ఎందుకు అన్నారు? |




-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| **** | నేనివి చేయగలనా? | **నేనివి చేయగలనా? – విద్యార్థి స్వీయ మూల్యాంకనం – పరిశీలన**<br><br>1.ఈ శీర్షిక ద్వారా నాలుగు ప్రశ్నలకు సమాధానాలు గుర్తింపజేస్తాను.<br>2. గుర్తించని విద్యార్థులు ఎంతమంది ఉన్నారో తెలుసుకుంటాను.<br>3. 20% కంటే ఎక్కువమంది వెనుకబడి ఉంటే బోధనతో పునర్బలనం చేయిస్తాను.<br>4. తక్కువ ఉంటే సలహాలు, సూచనలతో ప్రోత్సహిస్తాను. | పాఠ్యపుస్తకం |  |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

** పాఠశాల నిర్వహణ, వ్యక్తిగత సెలవులను అనుసరించి పాఠ్యప్రణాళికలో మార్పులు-చేర్పులూ చేసుకోవలెను.

** ఉపాధ్యాయుని,విద్యార్థుల, ప్రధానోపాధ్యాయుని ప్రతిస్పందనలను తప్పనిసరిగా రికార్డు చేయవలెను.




(మాకు తెలిసినంత విజ్ఞానంతో తయారు చేసినది. ఇదియే ప్రామాణికం కాదు)

* మీ విలువైన సలహాలు, సూచనలను అందించగలరని మనవి.

- అక్షరార్చన.కామ్